నవతెలంగాణ 1
మహబూబ్‌నగర్
మంగళవారం 3 అక్టోబర్ 2023 www.navatelangana.com

అంతర్జాతీయ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మహబూబ్ నగర్ : ముంబయి లోని అందేరి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఈ నెల 1, 2 తేదీల్లో జరిగిన 2వ అంతర్జాతీయ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్, సీనియర్ కరాటే మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ తెలిపారు. ఈ పోటీల్లో మొహమ్మద్ అర్ష్ జమీల్ కటా, కుమితే లో బంగారు పతకం సాధించడంతోపాటు అండర్-21 ఓపెన్ కటాస్ విభాగంలో అర్ష్ జమీల్ నేపాల్, బంగ్లాదేశ్ , శ్రీలంక, దేశాల క్రీడాకారులతో పోటీపడి గ్రాండ్ చాంపియన్ షిప్ సాధించినట్లు తెలిపారు. కటాస్‌లో అమాన్ ఖాన్, మొహమ్మద్ ఒవేస్ కటాలో , మొహమ్మద్ ఫర్హాన్ అలీ ప్రథమ స్థానం లో నిలిచి బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో అల్ నూర్ స్కూల్లో చదువు తున్న మహమ్మద్ సాబేర్ పాషా, మారియా బేగం ప్రథమ స్థానంలో బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. మొహమ్మద్ షరీఫ్ ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం , మొహమ్మద్ సూఫీయాన్ అలీ, తౌహీద్ అహ్మద్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ అభినందించారు.

బదిలీల ప్రక్రియను పునఃప్రారంభించాలి : టీఎస్ యూటీఎఫ్

మహబూబ్‌నగర్ : మల్టీజోన్ రెండులో నిలిచిపోయిన జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయుల పదోన్నతుల ప్రక్రియను పునఃప్రారంభించాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అర్హతగల స్కూల్ అసిస్టెంట్లకు హెచ్ఎం పదోన్నతులు కల్పించిన తదుపరి స్కూల్ అసిస్టెంట్ల బదిలీలు నిర్వహించాలని కోరారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేస్తూ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు విద్యాశాఖలో పెను సంక్షోభాన్ని సృష్టించాయని తెలిపారు. 23.08.2010 కంటే ముందుగా సర్వీసులో చేరిన ఉపాధ్యా యులకు టెట్ అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు ఇచ్చినందునే 2012 డీఎస్సీకి ముందు నియామకమైన ఉపాధ్యాయులు టెట్ వ్రాయాలన్న ఆలోచన కూడా చేయలేదని, ఇప్పుడు హఠాత్తుగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం స్కూల్ అసిస్టెంట్ పదోన్నతికి టెట్ తప్పనిసరి చేయటం అన్యాయమని తెలిపారు.

గాంధేయ మార్గంలోనే తెలంగాణ : మంత్రి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మహాత్మా గాంధీ స్ఫూర్తితోనే అహింసా మార్గంలో సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం సాధించారని, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ రోడ్ హైస్కూల్ వద్ద గాంధీజీ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మనం నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే అందుకు గాంధీజీ లాంటి మహనీయులు చేసిన పోరాటమే కారణమని అన్నారు. గాంధీజీ స్ఫూర్తితోనే కేసీఆర్ సైతం తెలంగాణ పోరాటంలో పాల్గొని విజయం సాధించారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో తామంతా పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రం సాధించుకోవడం, ఇప్పుడు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడం గొప్ప విషయం అన్నారు. మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, పీ ఆర్ టీ యూ అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ గౌడ్, రఘురాం రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు, నాయకులు లక్ష్మణ్, నవకాంత్, డీకే తదితరులు పాల్గొన్నారు.

అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ..

మహబూబ్ నగర్ : జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలను సోమవారం జిల్లా కేంద్రం లో అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేదలకు ఆసుపత్రి, రైల్వే స్టేషన్ మస్జిద్, ఇతర ప్రాంతాలలో పండ్లు మరియు బ్రెడ్లు పంపిణీ చేశారు. జాతిపితకు ఘనంగా నివాళులర్పించారు. సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా మాట్లాడుతూ ఈ శుభదినం సందర్భంగా మా సొసైటీ ప్రజా సేవ 26 సంవత్సరాలు పూర్తి చేసుకుని 27వ సంవత్సరంలో అడుగు పెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. తమ సొసైటీ ఆధ్వర్యంలో భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మహాత్మా గాంధీ చూపిన బాటలో నడుద్దామని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి మహమ్మద్ యాకూబ్ , షేక్ మహమూద్ జవాద్ అలీ పాల్గొన్నారు.

గాంధీకి ఘన నివాళి..

జడ్చర్ల: మహాత్మాగాంధీ అహింసా మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కొనియాడారు. మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గాంధీజయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్చర్ల పట్టణములోని పలు కూడలల్లో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాలకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్చర్ల పాతబజార్ గాంధీచౌక్ వద్ద ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అహింస మార్గంలో తెలంగాణను సాధించారని, తొమ్మిది ఏండ్ల నుంచి రాష్ట్రంలో శాంతియుత వాతావరణం నెలకొల్పబడిందని, సమాజంలో ఇలాంటి వాతావరణం ఏర్పడటం వలనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహాత్మాగాంధీకి ఇదే అసలైన ఘననివాళి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంతకు ముందు జడ్చర్ల మాజీ శాసనసభ్యులు స్వర్గీయ కీ :శే : కొత్త కేశవులు జయంతి సందర్భముగా మండల పరిషత్ కార్యాలయం (బ్లాక్ ఆఫీస్) ఆవరణలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భవిష్యత్ తరాలకు మార్గాలు : ఎంపీటీసీ

తెలకపల్లి : జాతిపిత మహాత్మాగాంధీ ప్రపంచానికి అందించిన శాంతి, అహింస, సత్యాగ్రహం సర్వోదయం, ధర్మ కర్తవ్యం వంటి ఉన్నత ఆదర్శాలే భవిష్యత్ తరాలకు మార్గాలని గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఎంపీటీసీ విజయలక్ష్మి అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రంలో , పరిసర గ్రామాలలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు విజయలక్ష్మి , లక్ష్మమ్మ సర్పంచ్ సురేఖ, ఉప సర్పంచ్ కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ బాలగౌడ్, సర్పంచులు వార్డు సభ్యులు అధికారులు, ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మహాత్ముడి జీవితం అందరికీ ఆదర్శం

మహమ్మదాబాద్: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మాహదాబాద్ మండల వ్యాప్తంగా మహమ్మదాబాద్, గాదిర్యాల్, జూలపల్లి, చౌదర్పల్లి, నంచర్ల ,మంగంపేట్ తదితర గ్రామాల్లో మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాదిర్యాల్ గ్రామంలో సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీ కోట్ల రాములమ్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి హాజీ, అనంతయ్య గుప్తా, సందొళ్ళ చిన్న హన్మయ్య, దేవనొల్ల హన్మయ్య, లక్ష్మీ కాంత్ రెడ్డి,గోవిందు నారాయణ,ముచ్చర్ల, ఆంజనేయులు, గోవింద కృష్ణయ్య, ముచ్చర్ల సురేష్, శీలం హన్మయ్య, కోట్ల రాములు, సందొల్ల భీమయ్య, దేవనొల్ల కృష్ణయ్య, కేహెచ్ వెంకటయ్య, ఇరివింటి అంజిలయ్య ,ఈడిగి అంజిలయ్య, హనుమంతు గౌడ్, పొగాకు అంజిలయ్య పాల్గొన్నారు.



మండల ప్రభుత్వ కార్యాల యాల ఆవరణలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ కమల, ఎంపీడీవో కృష్ణారావు, జిల్లా నాయకుడు లక్ష్మణ్ నాయక్, మోతీగనాపూర్తో ప్రతాప్ రెడ్డితో పాటు పలువురు గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రైవేట్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు జరుపుకున్నారు.



ఘనంగా గాంధీ జయంతి ..

బాలానగర్ : గాంధీ జయంతిని బాలానగర్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ..

గండీడ్ : మండల కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రీ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, సర్పంచులు పుల్లారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎంపీటీసీ బాలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి, ఎస్సీసెల్ ప్రెసిడెంట్ ఆశన్న, బీఆర్ఆర్ యువసేన పరిగి నియోజకవర్గ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, పులిందర్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ గౌడ్, నాయకులు కొండారెడ్డి, చెన్నారెడ్డి, తిరుపతయ్య, కృష్ణారెడ్డి, మల్కయ్య, హనుమయ్య, సాయిలు,లింగయ్య,అనిల్, మహమ్మద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

మహబూబ్‌నగర్ : మున్సిపల్ కార్మికులకు రూ. 26,000 కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చేపట్టనున్న చలో హైదరాబాద్‌కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయడంతో పాటు తదితర డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాలో కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రోడ్డుపైనే వంటావార్పు



బాలానగర్ : బాలనగర్ మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు జాతీయ రహదారిపై బస్టాండ్ కూడలి వద్ద 23వ రోజు సమ్మె చౌరస్తాలో నిరసనలో భాగంగా సోమవారం వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందని అంగన్వాడీల పట్ల మొండి వైఖరిని వీడి అంగన్వాడీ యూనియన్ నాయకులతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామాలలో అంగన్వాడీలో పేద ప్రజలకు సేవలు అందించడంలో ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గత 45 సంవత్సరాలుగా పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్స్ హెల్పర్లను రిటైర్మెంట్ బెనిఫిట్ కింద టీచర్ కు 10 లక్షలు,హెల్పర్స్ కు ఐదు లక్షలు ఇవ్వాలని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుంటే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియంత లాగా వ్యవహరించడం తప్పా సమస్యను పరిష్కరించాలని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని, అంగన్వాడీలతోని పెట్టుకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతి ఈ ప్రభుత్వానికి తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ నెల 4న అంగన్వాడీల రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ ను ముట్టడిస్తామని, అప్పటికి ప్రభుత్వం దిగిరాకుంటే తెలంగాణ రాష్ట్రంలోని ఎమ్మెల్యేలను గ్రామాలలో తిరగనివ్వకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు శ్యామ్ సుందర్, అంగన్వాడి యూనియన్ నాయకులు, సునీత, సుజాత, రాజేశ్వరి, కమల, రమ, మంగమ్మ, బాలమణి, సుశీల, స్వరూప మంజుల తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ బిల్లులు చెల్లించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్



నవతెలంగాణడెస్క్ : మద్దూరు మండల కేంద్రంలోని విద్యాధికారి కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల చేపట్టిన ఐదవ రోజు సమ్మెను తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ప్రారంభించారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా సమ్మె శిబిరంలోని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐదు రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం మాత్రం ఆవేవీ పట్టకుండా ఎన్నికలే పరమావధిగా ప్రచారార్భాటాలు చేస్తున్నారన్నారు. గత తొమ్మిది నెలలుగా చేసిన వంటలకు బిల్లులు రాక ఒక్కో పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులు లక్షల రూపాయలు అప్పులు చేసి వంటలు చేశారన్నారు. కానీ ప్రభుత్వ మాత్రం వారికి బిల్లులు చెల్లించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని అప్పుల ఊబీలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 18000లు ఇవ్వాలని, డ్రెస్ కోడ్ ఇవ్వాలని, ప్రతి ఏజెన్సీ కి సిలిండర్ ఉచితంగా ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలన్న కోరికలు చాలా న్యాయబద్ధమైనవన్నారు. ప్రభుత్వం వెంటనే వారి సమస్యలు పరిష్కరించి పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందులు లేనట్టు మధ్యాహ్న భోజనం ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, అరుణ్, హనుమంతు, పద్మ, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం



మహబూబ్‌నగర్ : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం మహబూబ్ నగర్ లోని స్కౌట్స్ భవనం ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీ పీఎస్ జిల్లా కార్యదర్శి ఎం. కురుమయ్య కేవీపీఎస్ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎ రాములు , సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కురుమూర్తి , కే వీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం. కురుమయ్య మాట్లాడారు. ఆత్మగౌరవం, సమానత్వం , కుల నిర్మూలన అనే లక్ష్యాలతో కేవీపీఎస్ 1998లో అక్టోబర్ 2న ఏర్పడిందని తెలిపారు. దళితులకు దేవాలయ ప్రవేశం చేయించడంతోపాటు , హోటళ్లలో రెండు గ్లాసుల విధానాన్ని రూపుమాపేందుకు అనేక ప్రతిఘటన కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. కేవీపీఎస్ మహబూబ్‌నగర్ పట్టణ కార్యదర్శి ఆది విష్ణువర్ధన్ మాట్లాడుతూ తమ సంఘం ఏర్పడి ఈ ఏడాదికి 25 సంవత్సరాలు అవుతుందన్నారు. ఈ సందర్భంగా ఏడాది పాటు రజతోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు . ఈ సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు వివిధ అంశాలపై సదస్సులు , సెమినార్లు నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాయిబాబా పట్టణ అధ్యక్షులు సత్యం ఉపాధ్యక్షులు వేణుగోపాల్ నాయకులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

అహింసా మార్గం ప్రపంచానికే మార్గదర్శకం : కలెక్టర్

కందనూలు : బాపూ చూపిన శాంతి, అహింసా మార్గం ప్రపంచానికే మార్గదర్శకంగా నిలిచిందని కలెక్టర్ పీ. ఉదయ్ కుమార్ అన్నారు. అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకొని సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో మహాత్ముని చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అహింసా సిద్ధాంతంతో ఏదైనా సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ప్రపంచం లో ఏ దేశమైనా గాంధీ చూపిన మార్గమే శిరోధార్యం అని తెలుసుకొని పాటిస్తున్నాయి అని చెప్పారు. ఆ నాడు మహాత్ముడు చెప్పిన స్వచ్ఛత, పరిశుభ్రత అనే మాటలు నేడు పట్టణాలతో సహా పల్లె పల్లెలు పాటిస్తున్నాయి. 'దేశానికి పల్లెలే పట్టుగొమ్మలు' అన్న జాతిపిత నినాదాన్ని చాటుతూ దేశంలో గ్రామాలు ప్రగతి సాధిస్తున్నాయన్నారు. మహనీయుని అడుగుజాడల్లో యువత పయనించాలని ఆయన కోరారు. పి.డి.డి.ఆర్డీవో నర్సింగ్ రావు, డి.పి.ఆర్. ఓ సీతారామ్, సి. సెక్షన్ సూపరింటెండెంట్ జకీర్, కలెక్టరేట్, ఇతర శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని గాంధీ విగ్రహానికి వినతి

మహబూబ్ నగర్ : తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె 8వ రోజు చేరిన సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. సోమవారం దీక్షా శిబిరంలో ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ఆశా వర్కర్‌లో ఎక్కువ మంది దళిత బహుజనులు ఉన్నారని వాళ్లంతా ఒక్కటిగా పోరాడాలని తెలిపారు. ఈ ప్రభుత్వం ఏ ఒక్క రంగాల్లో కూడా ఎవరికి న్యాయం చేయలేకపోతుందని ఆరోపించారు. పోరాటాల తెలంగాణలో నియంత పాలన కొనసాగుతుందని, దాని ఎదుర్కొనే సమయం ఆసన్నమైందన్నారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ఆశా వర్కర్లపై చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇస్తున్న పారితోషకాలను రూ.18వేలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అన్నారు. రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పనిచేయడం బీపీ షుగర్స్ థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారన్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఇంత చేస్తున్న వీరి పని లెక్క చేయకుండా వీరికి పారితోషికాలను మాత్ర మే నిర్ణయించా రని అన్నారు.కరోనా మహ మ్మారి కాలంలో కరోనాను నియం త్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారని అన్నారు. ప్రతిరోజు ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సబ్ సెంటర్స్ బస్తీ దవఖానాల్లో పనిచేయాలని ఆశా వర్కర్లకు ప్రభుత్వం చెబుతుందని తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర నాయకులు సాధన, జిల్లా నాయకులు యాదమ్మ పద్మ సునీత అనిత సునీత పద్మలతో పాటు 108 మంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.





గండీడ్ : మండల కేంద్రంలో ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధికసమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంఘీభావం తెలిపారు. వారి డిమాండ్లను ప్రభుత్వం అమలు చేసే వరకు ఆశావర్కర్లు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: హక్కుల కోసం సమ్మె చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేఎం నారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆశా వర్కర్లు చేపట్టిన



సమ్మె 8వ రోజు కొనసాగింది. ఆశా వర్కర్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేయం నారాయణ మాట్లాడుతూ ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం చట్టాన్ని అమలు చేయాలని, పీఎఫ్,ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాచారం రాఘవేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఈ పవన్ కుమార్,ఎంపీటీసీ వెంకట్రాములు, బల ముకుందం, ఈసా, లక్ష్మీకాంత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

జడ్చర్ల: ఆశా వర్కర్లు గత ఎనిమిది రోజులుగా తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని నిర్వహిస్తున్నటువంటి న్యాయమైన సమ్మెను పరిష్కరించాలని.. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం.. జిల్లా అధ్యక్షులు పోలే జగన్ డిమాండ్ చేశారు. అనంతరం జడ్చర్ల మండల కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో వారి యొక్క సమ్మె శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఉన్న అట్టి నిబంధనను అమలు జరపకపోవడం చాలా అన్యాయమని అన్నారు. వారు చేపట్టిన సమ్మె న్యాయమైందని, డిమాండ్లను పరిష్కరించకపోవడం చాలా దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కార్యదర్శి శంకర్ , యూనియన్ నాయకులు , కార్యకర్తలు శివ లీల, నర్సమ్మ ,కృష్ణమ్మ సుగుణ, శ్రీదేవి, మయూరి, సునీత, ప్రభావతి ,జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా వర్కర్లు చేపట్టిన నిరవధిక సమ్మె 8వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. సమ్మెకు మద్దతుగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్య



హాజరై మాట్లాడారు ఆశా వర్కర్ల యొక్క శ్రమను దోచుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం వారికి వేతనాలు నిర్ణయించాలని , ప్రసూతి సెలవులు ఇవ్వాలని ప్రభుత్వమే రికార్డులను సరఫరా చేయాలని ,అధికారుల వేధింపులు రాజకీయ నాయకుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు. వారు చేస్తున్న న్యాయమైన సమ్మెకు రైతు సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య మద్దతు తెలిపి ప్రసంగించారు. ఆశల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు . కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు లక్ష్మీ , విజయలక్ష్మి , తిరుపతమ్మ , బాలమణి , పుష్ప, వనజాక్షి , అరుణ పద్మావతి, సుమతమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గాంధీ చిత్రపటానికి డిమాండ్ల కూడిన వినతి పత్రం అందజేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు.



ప్లాస్టిక్ రహిత గ్రామంగా సల్లోనిపల్లి



హన్వాడ : మండలంలోని సల్లోనిపల్లి గ్రామపంచాయతీ వద్ద గాంధీ జయంతి సందర్భంగా గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రకటించడం జరిగింది ఈ కార్యక్రమానికి సర్పంచ్ లక్ష్మీనారాయణ , ఎంపీపీ బాలరాజ్ , సీనియర్ నాయకులు రమణారెడ్డి ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామంలో హొటల్ యజమానులకు టీ గ్లాసులు, నీరు తాగే క్లాసులు పంపిణీ చేశారు. గ్రామంలో ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ మన్నన్ మాజీ వైస్ ఎంపీపీ దస్తయ్య పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వర్ , గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాణంలో రచయిత పాత్ర కీలకం

- జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణసుధాకర్ రెడ్డి

మహబూబ్ నగర్ : సమసమాజ నిర్మాణంలో రచయితలది క్రియాశీలక పాత్ర అని జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణసుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లోని కాళోజీ హాల్ లో జరిగిన పాలమూరు సాహితి పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాలమూరు జిల్లా అంటే వలసల జిల్లా కాదని.. కవుల జిల్లా అని, సురవరం ప్రతాపరెడ్డి జన్మించిన నేల అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో పాలమూరు కవులు తమదైన పాత్ర పోషించారన్నారు. ఎందరో కవులు, రచయితలు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి ఉద్యమానికి ఊపిరిలూదారన్నారు. నేడు మన సమాజంలో నెలకొని ఉన్న అసమానతలను రూపుమాపేందుకు కవులు విశేషంగా కృషి చేయాలన్నారు. అనంతరం 2022 సంవత్సరానికి "అంతరంగపు భాష" కవితాసంపుటిని రచించిన డాక్టర్ జెల్ది విద్యాధర్ రావుకు జెడ్పీ చైర్మన్ పాలమూరు సాహితి పురస్కారంతో పాటు మెమెంటో, శాలువాతో పాటు 5116/- నగదు పురస్కారాన్ని అందజేశారు. సభకు అధ్యక్షత వహించిన జిల్లా కళాకారుల సంస్థ అధ్యక్షులు వీ.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో మేలిమి సాహిత్యాన్ని సృజిస్తున్న కవులకు ప్రతి సంవత్సరం పాలమూరు సాహితి పురస్కారాలను అందజేయడం అభినందనీయమన్నారు. పాలమూరు జిల్లా సంస్థానాల ఖిల్లాగా పేరుగడించిందన్నారు. పాలమూరు సాహిత్యం తెలంగాణ సాహిత్యానికి దిక్సూచి అని కొనియాడారు. ఎంతోమంది ఉద్దండులైన కవులు, రచయితలు, పరిశోధకులు, విమర్శకులు పుట్టిన నేల పాలమూరు జిల్లా అని కొనియాడారు. పాలమూరు సాహితీ అవార్డు వ్యవస్థాపకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో సమాజాన్ని చైతన్యపరిచే కవిత్వాన్ని ఆవిష్కరిస్తున్న కవులకు గత పదమూడు సంవత్సరాలుగా పాలమూరు సాహితి పురస్కారాలను అందజేస్తున్నామన్నారు. పాలమూరు గడ్డ నుంచి పాలమూరు సాహితి సంస్థ ప్రతి సంవత్సరం పురస్కారాలను లబ్ధప్రతిష్ఠులైన కవులకు ఇస్తుందన్నారు. ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వేంకటేశ్వరరెడ్డి, ప్రముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్, పురస్కార గ్రహీత డాక్టర్ జెల్ది విద్యాధర్ రావులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుంటి గోపి, బోల యాదయ్య, వల్లభాపురం జనార్దన, ఖాజా మైనోద్దీన, పులి జమున, కోటి సుభాష్, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమాలు

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జీ. మధుసూదన్ రెడ్డి

మహబూబ్ నగర్ : అధికారాన్నీ అడ్డుపెట్టుకొని నియోజకవర్గంలో అక్రమాలకు పాల్పడుతున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలకు వ్యతిరేకంగా సోమవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో నిరాహార దీక్ష చేపట్టారు. డీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రశ్నించే గొంతుకలను నొక్కుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అరాచక పాలన నుంచి తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ విముక్తి కల్పిస్తుందన్నారు. మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా ఏకమై పాలమూరులో అరాచక పాలనను తరిమికొడుదామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నియోజకవర్గంలో నియంత పాలన కొనసాగుతున్నదని ఆరోపించారు. పాలమూరులో గతంలో చూడని అక్రమాలు, దౌర్జన్యాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మధ్య అఘాదాన్ని సృష్టిస్తున్నారని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలను చైతన్యం చేస్తామని అన్నారు. ఎన్ని అరాచకాలు చేసినా ప్రజలు మార్పును కోరుతున్నారని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దీక్షలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎస్.వినోద్ కుమార్, నాయకులు వసంత, సిరాజ్ ఖాద్రీ, రాములు యాదవ్, బురుజు సుధాకర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, సిరాజ్ ఖాద్రీ, అజ్మత్ అలీ, రాములు యాదవ్, అవెజ్, చంద్రశేఖర్, మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా కేవీపీఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

నవతెలంగాణ వనపర్తి : కేవీపీఎస్ 25వ సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు భగత్ పూలమాల వేయగా, జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ కేవీపీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కేవీపీఎస్ సామాజిక సంఘం ఆవిర్భవించినప్పటి నుంచి పోరాటాలతో అనేక విజయాలు సాధించి పెట్టిందని అన్నారు. అందులో ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం స్మశానవాటిక స్థలాల జి ఓ నెంబర్ 1235 దళితులకి 101 యూనిట్లు, ఉచిత విద్యుత్ జీవో నెంబర్ 342 కులాంతర వివాహితుల ప్రోత్సాహకం రెండు లక్షల యాభై వేల పెంపు, జీవో నెంబర్ 12 లాంటి విజయాలను పోరాటాలతో సాధించిందని అన్నారు. రాబోయే కాలంలో గత పోరాటాలను గుణపాఠంగా తీసుకొని దళితుల సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో సమానత్వ సాధనకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధనకై ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ రాజ్యాంగ రక్షణకై పూల అణిచివేత దోపిడీ కపీడనకు వ్యతిరేకంగా మరిన్ని ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో %ఎజజూం% నాయకులు బీసన్న శరత్ రంజిత్ శివ బల్ రామ్ మధు ఐద్వా నాయకులు సాయిలీల తదితరుల పాల్గొన్నారు.



ఆత్మకూరు మండలంలో..

నవతెలంగాణ ఆత్మకూర్ : అమరచింత మండల కేంద్రంలో సోమవారం కేవీపీఎస్ కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ సి అరుణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ1998 అక్టోబర్ 2న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవీపీఎస్ ఆవిర్భవించిందన్నారు. దళితుల స్మశాన వాటికకు ప్రతి గ్రామంలో రెండు ఎకరాల స్థలమును సాధించిందన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ సాధన, దళితుల గృహ అవసరాలకు ఉచితంగా కరెంటు, కులాంతర వివాహాలకు ప్రోత్సాహం, ఇలా నిరంతర పోరాటాల ఫలితంగా వీటిని సాధించుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు, ఉపాధ్యక్షులు ఎస్.అజయ్,సీఐ టియు జిల్లా నాయకులు ఏ బుచ్చన్న, ఎస్ రవి, వినోద్, రవి, ప్రకాష్, అనంతమ్మ, వసంత, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి పనుల కోసం గ్రామసభ

నవతెలంగాణ వీపనగండ్ల : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గర 2023-24 ఆర్థిక సంవత్సరానికి చేపట్టే పనులపై గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో ఉపాధి హామీ పథకంలో సన్న, చిన్న కారు రైతుల కోసం, కొబ్బరి చెట్లు, మునిగ చెట్లు నాటుకోవడానికి అవకాశం ఉందని, గ్రామంలో చేపట్టే పనుల పై చర్చించారు. ఆసక్తి కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. అంతకుముందు గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరసింహా రెడ్డి, ఏపీవో శేఖర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నరేష్, వార్డు మెంబర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేడీఆర్ నగర్ బస్తీ దవాఖానలో రక్తదాన శిబిరం

నవ తెలంగాణ వనపర్తి : సేవా పఖ్వాడా లో భాగంగా సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని వనపర్తి కేడీఆర్ నగర్ బస్తీ దవాఖానలో స్వచ్ఛంద రక్తదాన నిర్వహించగా విజయవంతమైనదని జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ ఖాజా ఖుతుబుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రక్తదాన శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవిశంకర్ ప్రారంభించారు. ఈ శిభిరంలో జిల్లా రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ ఆర్. రాజేందర్ కుమార్ 19వ సారి, బస్తీ దవాఖాన వైద్యాధికారి డా. ఎం. ఎస్. ప్రమోద్ కుమార్ 13వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేశారని ఖాజా ఖుతుబుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారి డా. ఎంఎస్ ప్రమోద్‌కుమార్, జిల్లా రెడ్‌క్రాస్ కన్వీనర్ ఆర్.రాజేందర్ కుమార్, పిఈటి మురళీకృష్ణ, రక్తనిధి కేంద్ర పర్యవేక్షకులు లక్ష్మీపతి, సాంకేతిక నిపుణులు ఆర్.శ్రీనివాసులు, ఎం డి. వహీద్, ఎస్ కె మహమూద్, స్టాఫ్ నర్సు జె. లక్ష్మి, సి.తిరుపతమ్మ, ఎ ఎస్ ఏ సరిత, స్టాఫ్ నర్సు రమేష్, కేతావత్ కార్తీక్, భవాని పాల్గొన్నారు.



స్వచ్ఛ భారత్ ర్యాలీ

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో సోమవారం మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా విద్యార్థులతో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ చౌక్ నందు గాంధీజీ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఆయన ఆశయాలను కొనియాడారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని, ప్లాస్టిక్ నివారణకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమం మున్సిపల్ కౌన్సిలర్లు,రామకృష్ణ, ,కో ఆప్షన్ సభ్యులు, రియాజ్ అలి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, ప్రజా ప్రతినిధులు, మునిసిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో గిరిజన నాయకుల చేరిక

నవతెలంగాణ పెబ్బేరు : పెబ్బేరు మండలం గుమ్మడం తండా గ్రామ అధ్యక్షుడు హన్మంతు నాయక్, యువజన అధ్యక్షుడు మోతీలాల్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో 33 మంది గిరిజన యువకులు బీఆర్ఎస్ పార్టీలో సోమవారం చేరారు. వారికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వస్తున్నారని మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు.

రెవెన్యూ డివిజన్ కోసం సంతకాల సేకరణ.

నవ తెలంగాణ ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌక్‌లో ఆత్మకూరును రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ప్రకటించాలని రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సాధన కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా మంత్రి హరీష్‌రావు ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ అమలు కాలేదని, ఇచ్చిన మాట ప్రకారం ఆత్మకూరు ఉనికిని కాపాడుకునేందుకు రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు తిప్పారెడ్డి, అశోక్ రావు, మొగలి గంగాధర్ గౌడ్, సాధన సమితి నాయకులు గడ్డం శ్రీనివాస్, రవీందర్, రవికాంత్, శ్రీహరి, ఆనంద్, శశిధర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి హరీష్‌రావు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ వనపర్తి : అక్టోబర్ 4వ తేదీన రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కొత్తకోట పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులు ఆదేశించారు. సోమవారం సాయంత్రం అధికారులతో వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. మదనాపూర్‌లో డబుల్ బెడ్ రూం భవనాల ప్రారంభోత్సవం చేయనున్నారని, ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. కొత్తకోటలో 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు చేస్తారని, ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం బహిరంగ సభలో మంత్రి ప్రసంగించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా హెలిపాడ్ స్థలం సిద్ధం చేయడం, ఫైర్ వాహనం, అంబులెన్స్ ఏర్పాట్లు చూసుకోవాలని సూచించారు.దసరా పండుగను పురస్కరించుకొని వనపర్తి జిల్లాలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలన్నారు. జిల్లాలోనీ గ్రామపంచాయతీ లకు ఇవ్వాల్సిన స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ ఏర్పాట్లు చూసుకోవాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.



మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

- పట్టణాలకు ధీటుగా పల్లెల్లో సౌకర్యాలు
- సాగునీటి రాకతో పెరిగిన ఉపాధి అవకాశాలు
- అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ -పెద్దమందడి

గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం పెద్దమందడి మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. గాంధీ జయంతి సందర్భంగా పలు గ్రామాల్లో మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పల్లె ప్రగతితో మెజారిటీ సమస్యల గ్రామాల్లోని పరిష్కారం అయ్యాయని, కలిసికట్టుగా గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు. ప్రజల సహకారంతోనే గ్రామాల అభివృద్ధి చెంది పట్టణాలకు ధీటుగా పల్లెల్లో సౌకర్యాలు తెలంగాణ ప్రభుత్వం కల్పించిందని వారు తెలిపారు. విద్య, వైద్య సౌకర్యాలు మెరుగు పరిచి, సాగునీటి రాకతో వ్యవసాయం బలోపేతమై ఉపాధి అవకాశాలు పెరిగాయని వారు అన్నారు. ప్రభుత్వ సహకారంతో అన్ని వర్గాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, సమాజంలోని అన్ని వర్గాలు ఉన్నతంగా జీవించాలన్నదే తెలంగాణ ప్రభుత్వ తపన అని వారన్నారు. పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన సూర కురుమయ్య భౌతికఖాయానికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను, బలిజపల్లి - జంగమాయపల్లి జంటగ్రామాల మాజీ సర్పంచ్ వీరపాగ సత్యం సతీమణి వీరపాగ లక్ష్మి ఇటీవల మరణించారు సోమవారం వారి ఇంటికివెళ్లి భర్త సత్యాన్ని, పెద్దమందడి మండలం ముందరితండాలో అకాలమరణం చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త నారాయణ కుటుంబాని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పరామర్శించారు. పెద్దమందడి మండలం జగత్ పల్లిలో రూ.20 లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన, రూ.10 లక్షలతో నిర్మించిన శివాలయం ప్రహరీగోడ ప్రారంభించారు. మణిగిల్లలో రూ.6.50 కోట్ల హైలెవెల్ బ్రిడ్జి, మణిగిల్ల అలుగు రహ దారి, బుగ్గపల్లితండా రహ దారుల అభివృద్ధి పన ులకు శంకుస్థాపన, దొడ గుంటపల్లి నుండి అంకూర్ కు రూ.90 లక్షలతో నిర్మించే బీటీ రహదారికి శంకుస్థాపన, పెద్దమందడి మండల కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముని విగ్రహానికి నివాళులు అర్పించి, రూ.20 లక్షల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం, రూ.20 లక్షల రెండు ఫార్మేషన్ రహదారులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ మన్యపు రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు విట్ట శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, కుమార్ యాదవ్, ఎంపిటిసిలు వరలక్ష్మి, చిన్నమ్మ, కురుమయ్య ఉప సర్పంచ్ లు శ్రీనివాస్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





మీడియాపై నిర్బంధం ప్రజాస్వామ్యానికే పెనుముప్పు

టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు మధు గౌడ్

నవ తెలంగాణ వనపర్తి : మీడియాపై నిర్బంధం, అణచివేత భారతదేశ ప్రజాస్వామ్యానికే పెనుముప్పని టియుడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు గుండ్రాతి మధు గౌడ్ హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి రాజీవ్ చౌక్ లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా శాంతియుత నిరసన చేపట్టారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. మాధవరావు అధ్యక్షతన వహించగా మధుగౌడు మాట్లాడారు. ప్రస్తుతం దేశంలో మీడియాను రక్షించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం మీడియా రక్షణ చట్టాన్ని తేవాలని, కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలోని లోపాలను ఎత్తి చూపిన మీడియాను అణచివేస్తున్నారని కొందరు జర్నలిస్టులు హత్యకు గురి కాగా, మాఫియా బెదిరింపులు, దాడులు, అరెస్టులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటు పాలకులు, అటు మాఫియా, అక్రమార్కుల మధ్య మీడియా పాత్ర ప్రమాదంలో పడిందని, మీడియా రక్షణ చట్టం తేవాలని, కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో మీడియా విస్ఫోటనం నేపథ్యంలో మీడియాను రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రతి పౌరుడు తీసుకోవాలన్నారు. మీడియా, జర్నలిస్టులకు పాలకులు, ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో మీడియాకు రక్షణ కరవైతే వాస్తవాలు ఎలా బయటకు వస్తాయని ప్రశ్నించారు. వాస్తవాలు బయటకు రాకపోతే సమాజం ఎంతో నష్టపోతుందని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత లేదని, సేవా భావంతో సమాజం ప్రజల కోసం శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు, ఇండ్లు, విద్య, ఆరోగ్యం, ఉద్యోగ భద్రత, విధుల్లో రక్షణ కల్పించాలన్నారు. 2021లో కరోనా నుంచి జర్నలిస్టులకు 50 శాతం రైల్వే పాసులను ఇవ్వటం లేదని, పునరుద్ధరించాలని కోరారు. సోషల్ మీడియాకు బాగా ఆదరణ పెరిగిందని, డిజిటల్ మీడియా ప్రాధాన్యత సంతరించుకున్నదని అయితే రాసే వార్తల్లో విశ్వసనీయత ప్రజా ప్రయోజనాలు గీటురాయిగా ఉండాలన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. మాధవరావు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి, సీనియర్ జర్నలిస్ట్ ఊషన్న, స్టాపర్ రాజు, ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్, టౌన్ ప్రధాన కార్యదర్శి మన్యం, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నవీన్, ఉర్దూ పత్రిక రిపోర్టర్ కమల్ తదితరులు మాట్లాడారు. అనంతరం మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శివ,జిల్లా ఉపాధ్యక్షుడు యాకుబ్,సీనియర్ జర్నలిస్ట్ పార్థరెడ్డి, జర్నలిస్టులు గోపాల్, బాబు, విష్ణు, శ్రీకాంత్,విజయ్ కుమార్, సి.అంజి, కుమార్, వహీద్, మోహన్ బాబు, నరసింహ రాజు, సురేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీ మార్గం అన్నివేళలా ఆచరణీయం

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ వనపర్తి : ఆయుధాలతో సాధించలేనిది అహింసతో సాధించిన గాంధీ మార్గం అన్నివేళలా ఆచరణీయమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. భారతదేశ స్వతంత్ర పోరాటం సమయంలో ఆధునిక మారణాయుధాలు కలిగిన బ్రిటిష్ వారితో ఎదురు వెళ్లి అదే ఆయుధాలతో పోరాటం చేయడం వల్ల ఫలితం ఉండదని గ్రహించిన గాంధీ అహింసా వాదంతో తిరుగులేని ఆయుధాన్ని బ్రిటిష్ వారిపై ప్రయోగించి, వారు ఏర్పాటు చేసిన సమావేశాలలో పాల్గొంటూ చాలా చాకచక్యంగా స్వాతంత్రాన్ని సంపాదించారని ఆ స్పూర్తిని ప్రతి ఒక్కరూ పొందాలని వనపర్తి జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కార్యాలయాల సమీకృత భవన ప్రాంగణంలో సోమవారం జాతిపిత గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో సమాజం ఆర్థికంగా, వ్యవసాయకంగా, విద్య, వైద్య రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆశించిన గాంధీ కలలు సహకారం అవుతున్నాయన్నారు. ప్రశ్నించడానికి భయపడే ఆనాటి సమాజంలో అందరినీ ఒక తాటిపైకి తీసుకొచ్చి శాంతియుతంగా అహింసా మార్గంలో నడిపించి బ్రిటీష్ వారిలో వణుకు పుట్టించిన గాంధీ ఆలోచన విధానం నేటికీ విశేషంగానే చెప్పబడుతుందని ఆయన అన్నారు. **వ్యవసాయం, దేశ రక్షణకు లాల్ బహదూర్ శాస్త్రి మొదటి ప్రాధాన్యం**

కష్ట సమయంలో భారతదేశంలో ప్రధానమంత్రిగా బాధ్యతలు తీసుకున్న లాల్ బహదూర్ శాస్త్రి జై జవాన్.. జై కిసాన్ అనే నినాదంతో ముందుకు వెళ్లారని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. ఒకే సమయంలో ఆహార ఉత్పత్తికి, దేశ రక్షణకు వారు తీసుకున్న ప్రణాళిక బద్ధమైన కార్యక్రమాలు నేడు ఎంతగానో విజయం సాధించాయని ఆయన కొనియాడారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ద్వారా తమ ప్రతినిధులను తామే ఎంచుకొని సుపరిపాలన దిశగా అడుగులు వేసే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించిందని, ఈ దిశగా జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో విశేషంగా జరుపుతున్నారని వనపర్తి జిల్లా పరిషత్ అధ్యక్షులు ఆర్ లోకనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడానికి ఓటింగ్ శాతం పెంచడానికి జిల్లాలో విశేషమైన జరుగుతుందని గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఫలితాలు అనుభవంలోకి వస్తున్నాయని ఆయన అన్నారు. డిపిఓ నర్సింలు వ్యవసాయ మహిళా కళాశాల ప్రిన్సిపల్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం పదవి విరమణ చేసిన వ్యవసాయ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎం సుధాకర్ ను కొత్తగా బాధ్యతలు తీసుకున్న ఏ కృష్ణ అగ్రాణమి ప్రొఫెసర్ లను సత్కరించారు.



టిఎస్ఆర్‌టిసి వనపర్తి డిపోలో..

స్వాతంత్ర సమర యోధుడు, అహింస వాది, భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వనపర్తి డిపోలో డిపో మేనేజర్ వేణుగోపాల్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి సోమవారం ఘన నివాళులు అర్పించారు. టి ఎస్ ఆర్ టి సి వనపర్తి డిపోలో అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో డిపో మేనేజర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమ్మ, టిబిటి మచుపల్లి కృష్ణ, ఏ డి సి కెటట ఎస్ శెట్టి డి సీ సాయి రెడ్డి తదితర అధికారులు డిపోలోని సిబ్బంది గ్యారేజీ మెకానికులు డ్రైవర్ కండక్టర్లు యూనియన్ ఏ కృష్ణయ్య, కె.కుర్మయ్య, కె ఎం పీ ఎల్ రమేష్, రాచాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లేబర్ యూనియన్ అధ్యక్షులు సదుర్ల రమేష్ బాబు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు : ప్రజలందరు మహాత్మాగాంధీ ఆశయ సాధనకు, ఆలోచనలకు అనుగుణంగా ముందుకు సాగాలని టిఆర్ఎస్ నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పెబ్బేరు పట్టణం లోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పూల మాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. పెబ్బేరు పురపాలక కేంద్రంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ పట్టణ అధ్యక్షులు వెంకట రాములు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ చైర్పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయినాథ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ మహాత్ముని, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలతో నివాళులు అర్పించారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల : కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర టిపిసిసి సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు అన్నారు మండల కేంద్రంలో సత్యమేవ జయతి కార్యక్రమంలో భాగంగా పాదయాత్రను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేపట్టారు మండల కేంద్రంలోని మహనీయుల విగ్రహాల ముందు గాంధీజీ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి రాష్ట్ర టీపీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర రావు, తోపాటు కొల్లాపూర్ నియోజక వర్గ అబ్జర్వర్ రాజీవ్ జమాకండికర్ వాసుదేవ మూర్తి, కొల్లాపూర్ మాజీ ఎంపీపీ గాదెల సుధారాణి పూలమాలవేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలో చౌరస్తా దగ్గర మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలను నిర్వహించుకున్నారు. గాంధీజీ చిత్రపటానికి మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్, వల్లభాపురం నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష లు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్ పూలమాలవేసి నివాళులర్పించారు

ఆశలకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం, ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ వనపర్తి : రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 8వ రోజు సమ్మె ఆశా వర్కర్స్ అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బుచ్చమ్మ అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు, పుట్ట ఆంజనేయు తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సునీతలు మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 28,000 మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు చిట్టెమ్మ , శ్యామల, భాగ్య, లక్ష్మి నర్సు బాయ్ అనిత, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు మండలంలో..

ఆత్మకూరు : ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో సోమవారం గాంధీ జయంతి సందర్భంగా వివిధ పట్టణాలలో గాంధీ విగ్రహానికి అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పత్రాలు ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్ , నాయకురాలు విజయ, సంధ్య, మాట్లాడారు. కేసీఆర్ చర్చల పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదని, పిఆర్సి ముఖ్యము కాదని, కనీస వేతనాలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగాలుగా గుర్తించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలములోని అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. ఆశా కార్యకర్తలు కూడా గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు .ఈ సందర్భంగా కనీస వేతనం 18000 ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని ,ఉద్యోగ భద్రత, కల్పించాలని పేర్కొన్నారు.

అమరచింత మండలంలో..

అమరచింతలో.. అమరచింత పట్టణంలోని పాత బస్టాండ్ దగ్గర గల గాంధీ విగ్రహానికి ఆశ అంగన్వాడి కార్యకర్తలు గాంధీ విగ్రహానికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిం.ది ఈ సందర్భంగా మండలంలోని అంగన్వాడీ సిబ్బంది స్వర్ణలత, వజ్రమ్మ, భార్గవి, రేణుక, ఆశ కార్యకర్తలు శాంతమ్మ ,సంధ్య సుజాత, తదితరులు పాల్గొన్నారు.

చింతలకుంట ఆంజనేయ స్వామికి వెండి కిరీటం, పాదాలు బహుకరణ

నవ తెలంగాణ పెబ్బేరు : భక్తుల కోరిన కోరికలు తీర్చే చింతలకుంట పాతపల్లి ఆంజనేయస్వామికి భక్తులు వెండి కిరీటం పాదాలు బహుకరించినట్లు పాతపల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు తెలిపారు. సోమవారం సంధ్యారాణి భర్త వడ్ల రమేష్ హైదరాబాద్ వాస్తవ్యులు పాతపల్లి ఆంజనేయ స్వామికి 515 గ్రాముల వెండి కిరీటం, 355 గ్రాము లు సుమారు 70 వేల విలువగల వెండి పాదాలు కిరీటం ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకుని పూజారికి తమ చేతుల మీదుగా అందించారని సర్పంచి తెలిపారు. సంధ్యారాణి సొంత ఊరు చిన్నంబావి మండలం పెద్దమారు. వెండి వస్తువులు బహువరించిన భక్తులకు సర్పంచ్ రవీందర్ నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

సమాజంలో ఎప్పటికైనా సత్యానిదే గెలుపు

- ఏఐసీసీ అబ్జర్వర్ చంద్రశేఖర్ రెడ్డి
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నవతెలంగాణ వనపర్తి : సమాజంలో ఎప్పటికైనా సత్యం గెలుస్తుందని, ఎప్పటికీ నిలుస్తుందని ఏఐసీసీ అబ్జర్వర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. సత్యమేవ జయతి పాదయాత్ర ను అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీజీ చౌరస్తా, ఇందిరా గాంధీ చౌరస్తా, రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు పాదయాత్ర కొనసాగింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా పట్టణ నాయకులు అందరూ కలిసి మహాత్మా గాంధీ విగ్రహానికి, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసిసి అబ్జర్వర్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సత్యమే ఎప్పటికీ గెలుస్తుంది.. నిలుస్తుందని ఆచరణలో నిరూపించిన గాంధీజీ సిద్ధాంతాన్ని ఎల్లవేళలా అనుసరిస్తూ కాంగ్రెస్ పార్టీ దేశాన్ని నిర్మించిందన్నారు. సత్యంపైనే నిలబడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. కానీ ఇచ్చిన తెలంగాణను అసత్యం, అబద్దాలతో, అలవి కాని హామీలతో ప్రజలను నమ్మించి అప్పటి టీఆర్ఎస్, ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్రూం ఇండ్లు, దళితులకు మూడు ఎకరాల భూమి, అమరుల కుటుంబాలకు పదవులు, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇలా ఇచ్చిన హామీలు ఏవీ అమలు చేయకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ మోసపూరిత పాలన సాగిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి అసత్యపూరితమైన వైఖరిని ప్రజలకు తెలియజేయాలని ఈ సత్యమేవ జయతే పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఏఐసీసీ అబ్జర్వర్ మంజుల గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బిసి అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



'ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి'

మదనాపురం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ తెలిపారు.మధనపురం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి సోమవారం నాడు ఆశాలు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సంధర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడారు.ఆశాలకు 18000 జీతాన్ని పెంచి సమస్యలను పరిష్కరించాలని వెల్లడించారు.కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు కవిత, అనసూయ,గౌరి,మౌలానా,జిలేఖ,సలీమ, సుభాషిణి, బాగ్యారాణి,తదితరులు పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి అంగన్వాడీల వినతి

మదనాపురం : తమ సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు మదనాపురం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి సిఐటీయు అధ్వర్యంలో సోమవారం నాడు వినతిపత్రాలు అందజేశారు.ఈ సంధర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నిక్సన్ అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడారు.

మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి : టీయూడబ్ల్యూజే,ఐజేయు

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో సోమవారం టీయూడబ్ల్యూజే ,ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు.. టీయూడబ్ల్యూజే నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా నాయకులు కంచర్ల శ్యాంసుందర్ మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో కేంద్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ దేశంలో వెంటనే జర్నలిస్టులకు మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మీడియా పై జరుగుతున్న దాడులను విచారించడానికి జర్నలిస్టుల గొంతు నొక్కకుండా ఉండడానికి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ప్రయాణ సౌకర్యార్థం గతంలో ఉన్న రైల్వే పాస్ లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వినతి పత్రాన్ని సమర్పించారు ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ,ఐజేయు నాగర్ కర్నూల్ జిల్లా సీనియర్ సభ్యులు కంచర్ల శ్యాంసుందర్ దస్తగిరి సహదేవుడు ఎస్ ఎస్ బాబు కురుమూర్తి అవుట శ్రీనివాస్ భరత్ నేతాజీ కేబుల్ ఛానల్ యూనియన్ అధ్యక్షులు పరశురాం రియాజ్ రమణ ప్రసాద్ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య రక్షా ముఖ్యమంత్రి సహాయ నిధి : ఎమ్మెల్యే



తెలకపల్లి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేసిన నిరుపేదల ఆరోగ్య రక్ష ముఖ్యమంత్రి సహాయ నిధి పథకమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన బన్నే ఎల్లయ్య ఇటీవల అనారోగ్యానికి గురికాగా మెరుగైన వైద్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.1 లక్ష 50,000 రూపాయల సహాయ నిధి ఎల్ వో సి లెటర్ ను సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చెన్న నరసింహ. బీ రాములు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించకపోతే ప్రగతి భవాన్‌ను ముట్టిడిస్తాం



కొల్లాపూర్ : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకపోతే ప్రగతి భవాన్‌ని ముట్టిడిస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డీ. ఈశ్వర్ అన్నారు. కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో అంగన్వాడీలు గాంధీకి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలియజేయడం జరిగింది. అంగన్వాడీల సమ్మె సోమవారంతో 22వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీల పరిష్కరించకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. తక్కువ వేతనం ఇచ్చి ప్రభుత్వం ఇచ్చిన అన్ని రకాల పనులు చేస్తూ అంగన్వాడీలను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె అన్నారు. మరొకవైపు నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చి అంగన్వాడీ సెంటర్లలో మూసివేసే దానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆమె అన్నారు. గతంలో యూపీఏ ప్రభుత్వం 100 నిధులు కేటాయిస్తే ఇప్పుడు వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం కేవలం 60శాతం నిధులను కేటాయిస్తూ మొత్తం అంగన్వాడీ వ్యవస్థను విచ్ఛిన్నం చేసిందని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణకేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2017 నుంచి కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనం రాష్ట్ర ప్రభుత్వంవెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు . సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూని యన్ ప్రాజెక్టు కే నీరజ, లక్ష్మీ, చెన్నమ్మ, హుస్సేన్ అమ్మ, శోభ శ్యామల, నిర్మల, వసంత, మండలంలోని టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు అమలు చేయాలి

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న



కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాంప్లెక్స్ దగ్గర సంఘ సీనియర్ నాయకులు కేతపల్లి సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న మాట్లాడుతూ దళితుల సామాజిక ఆర్థిక సమానత్వం సాధనకై కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ 1998 అక్టోబర్ 2న ఏర్పడిందన్నారు. కేవీపీఎస్ ఏర్పడే నాటికి రాష్ట్రంలో అనేక దళిత సంఘాలు ఉన్నాయని, ఘటనలు జరిగినప్పుడు దళితులంతా సంఘటితమై విశాల ఐక్యతతో హక్కులను సాధించాలనే లక్ష్యంతో కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. దళితులు అభ్యుదయవాదులందరినీ సమీకరించి ప్రతిఘటన ఉద్యమాలను నిర్వహించింది దళితులతో పాటు ఇతర కులాల వారిపై సాగే వివక్షకు వ్యతిరేకంగా పోరాడుతున్నది ఏ కులంలో పుట్టిన ఏ రాజకీయ పార్టీలో ఉన్న కుల వివక్ష నిర్మూలించాలని భావించే వారిని సంఘంలో పనిచేయిస్తున్నది కులాంతర వివాహాలను ప్రోత్సహి స్తుంది. భూమి బడ్జెట్ దేశ సంపదలో వాటాకై ప్రభుత్వ ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ బీసీ రిజర్వేషన్లపై అమలుకై పోరాడుతున్నది విద్యా వైద్యం దళితుల హక్కుల అమలుకు పోరాడుతున్నది దళితుల ఐక్యతకు కృషి చేస్తున్నది అన్నారు దళితుడికి స్మశాన వాటికలు లేవు ఇతర కులాల స్మశాన స్థలాల్లో దళితుల శవాలను సమాధి చేయనివ్వరు రాష్ట్రవ్యాప్తంగా సామాజిక సైకిల్ చైతన్య యాత్రలు బివి రాఘవులు ఆధ్వర్యంలో జరిగాయి. 60 రకాల వివక్ష రూపాలను బహిర్గతం చేసింది రెండు గ్లాసులను . కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం పోరాడడం వలన 342 జీవో ప్రకారంగా దళితుల గృహాలకు నూట ఒక్క యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వాలని ఇవ్వాలని సాధించామన్నారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సీనియర్ నాయకులు సత్యనాయణ. ఉపాలపాడు బంగారయ్య .చింత శివకుమార్ భాష రాములు చంద్రయ్య రజిత చిన్నమ్మ రాములమ్మ పాల్గొన్నారు


అంగన్వాడీలను పర్మినెంట్ చేస్తాం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ



బల్మూరు : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలను పర్మినెంట్ చేస్తూ తొలి సంతకం చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. సోమవారం మండల కేంద్రంలో కొనసాగుతున్న అంగన్వాడీల 21వ రోజు రిలే నిరసన సమ్మె కార్యక్రమానికి ఆయన మద్దతు మాట్లాడారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తుంటే ప్రభుత్వం మాత్రం మట్టి ఖర్చులని నామమాత్రపు పరిహారమంటూ ఇచ్చి చేతులు దులుపుకునేందుకు ప్రయత్నిస్తున్నదని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు.. వారికి వచ్చే జీతం సరిపోక నే సమ్మెబాట పట్టారని, ప్రభుత్వం దీనిని తప్పుదోవ పట్టించి సమ్మెను నీరుగార్చే ప్రయత్నం చేయడం తగదన్నారు. పర్మెంటు అయినట్లయితే వారికి ప్రభుత్వపరంగా అన్ని అలవెన్సులు దక్కుతాయని అందుకే కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీలను పర్మినెంట్ చేసేందుకు నిర్ణయం తీసుకొని హామీలు ఇస్తున్నట్టు తెలిపారు. అంగన్వాడీలు సమ్మె ఇంకా ఉధృతం చేసి సమస్యలను సాధించుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ నాయకులు ప్రజలు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు ఉన్నారు.

మహిళకు అండగా ఐక్యత ఫౌండేషన్..



వెల్దండ : మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన దొబ్బల పార్వతమ్మ అనారోగ్యంతో బాధప డుతుంది. గ్రామస్తుల ద్వారా సమా చారం తెలుసుకున్న కల్వకుర్తి నియో జకవర్గ కాంగ్రెస్ నాయకులు , ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘ వేందర్ రెడ్డి తనవంతు సహాయం రూ. 5వేల ఆర్థిక సహాయం ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి ,రమేష్ గౌడ్, కొండల్ యాదవ్, గొడుగు మల్లయ్య, దొబ్బల మహేష్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ..

గాంధీ విగ్రహానికి వినతి

- చెవిటి, మూగ, గుడ్డి ప్రభుత్వాన్ని కళ్లు తెరిపించాలి - సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు



కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 8 రోజుల నుంచి సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వ మాత్రం ఎలాంటి సమస్యలు పరిష్కరించకపోగా సమస్యలపై దాటవేస ధోరణి అలంబిస్తుందని ఆశ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గాంధీ విగ్రహం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన ప్రత పత్రాన్ని గాంధీజీ జయంతి సందర్భంగా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వర్ధన్ పర్వతాలు మాట్లాడుతూ చాలీచాలని వేతనంతో పని చేస్తున్న ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఫిక్స్ డు వేతనం 18000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు ప్రభుత్వం ఇచ్చే అన్ని రకాల కార్యక్రమాలతోపాటు పేద ప్రజలకు బాలింతలకు నిత్యం సేవలందిస్తూ వారి సంక్షేమానికి పాటుపడుతున్న ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన అన్నారు. అందులో భాగంగా కరోనా కష్టకాలంలో కూడా పేద ప్రజలకు సేవలందించి ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తింపు పొందిన వేతనాలు ఇవ్వడంలో కనీస వేతనాలు అమలు చేయడంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం లేదని ఆయన అన్నారు మరొకవైపు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి అందరి సమస్యలు పరిష్కరిస్తామని వేదికలపై చెప్తున్నా ప్రభుత్వం ముందు సమస్యలు పరిష్కరించి ఆశ వర్కర్లకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆశాలకు పెద్ద మొత్తంలో వేతనాలు ఇస్తున్నామని చెప్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్న ఫిక్స్ డు వేతనం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు కనిపించడం లేదా అని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఆశ వర్కర్లతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ ఆశ వర్కర్ యూనియన్ నాయకురాలు శకుంతల చంద్రకళ సువర్ణ నాగలక్ష్మి వరలక్ష్మి లక్ష్మి శోభ గౌరమ్మ జయశ్రీ వెంకటమ్మ మానస కృష్ణవేణి అలివేల నిర్మల అనురాధ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

బిజినేపల్లి : మండల కేంద్రంలో నిర్వహిస్తున్నఆశావర్కర్ల నేడు మండల కేంద్రంలో ఉన్నటువంటి గాంధీ విగ్రహానికి తమ న్యాయమైన డిమాండ్లతో వినతి పత్రం గాంధీ జయంతి సందర్భంగా ఇవ్వడం జరిగింది ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని తమకు 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఆశా వర్కర్లను వెట్టిచాకి చేస్తుందని కనీస వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తుందని పక్క రాష్ట్రంలో ఫిక్స్ వేతనం ఉంటే తెలంగాణలో పారితోషకం ఇస్తుందని కాబట్టి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని ఆశా వర్కర్ల జిల్లా యూనియన్ అధ్యక్షులు చెన్నమ్మ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు కరోనా లాంటి కష్ట కాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రోగులకు సేవ చేయడం జరిగిందని వారు తెలిపారు కాబట్టి నేటికైనా తమ గోడును గుర్తించి ప్రభుత్వం వెంటనే తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు కార్యక్రమంలో వరలక్ష్మి కృష్ణవేణి పార్వతి శశికళ సరస్వతి సుమతి పాల్గొన్నారు



బల్మూరు : మండల కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ఆశా వర్కర్లు కలిసి వారికి మద్దతు తెలియజేయడం జరిగింది..ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం వస్తె మన బ్రతుకులు మారుతాయి అని నమ్మిన అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ నట్టేట ముంచిన పరిస్థితి ఉంది.కరోనా మహమ్మారి కాలం లో కరోనాను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారు అన్ని పనులను నిర్వర్తిస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశాలకు నేటికీ ఫిక్సుడ్ జీతం లేక ఆశా వర్కర్లు అన్యాయానికి గురవుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అశాలకు ఇస్తున్న పారితోషికం 18 వేలు ఇవ్వాలి, టిబి స్పూటమ్ డాబ్బలను ఆశావర్కర్ల తో మోపించే పనిని రద్దు చేయాలి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు



కల్వకుర్తి/తెలకపల్లి: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె రోజు రోజుకు మరింత ఉధృతం అవుతుంది. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం పెద్ద వారు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా మండివైఖరి అవలంబిస్తున్నారని అన్నారు. వారి సమస్యలు పరిష్కరించకుంటే రాబోయే ఎన్నికలలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభీష్టం మేరకే పార్టీ మారిన ఎమ్మెల్సీ కసిరెడ్డి..

- కసిరెడ్డి యువసేన మండల నాయకులు



వెల్దండ : ప్రజాభీష్టం మేరకే ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి పార్టీ మారి కల్వకుర్తి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నారని మండల కసిరెడ్డి యువసేన నాయకులు చెర్క రాజ శేఖర్, కేషమల్ల కృష్ణ, హరికిషన్‌లు అన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కల్వకుర్తిలో జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి హరీష్ రావు , బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిపై విమర్శలు తగదని అన్నారు. ప్రజల అభిప్రాయం మేరకు, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి 2014 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ప్రజా జీవితం లోకి అడుగు పెట్టారని అన్నారు. నారాయణ రెడ్డి ప్రజాబలం చూసి ముఖ్య మంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారని , 2014 నుంచి 2018 వరకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి చేసిన అభివృద్ధి వల్ల 2018 శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే గా జైపాల్ యాదవ్ గెలిచారని అన్నారు. నైతిక విలువలకు కట్టుబడి ఎమ్మెల్సీ పదవికి నారాయణరెడ్డి రాజీనామా చేయబోతున్నారని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుర్తి నియోజక వర్గానికి సాగునీరు తీసుకు రావడంలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు . గ్రామ గ్రామాన సీసీ రోడ్లను ఏర్పాటు చేశారని ఎంతోమంది పేద ప్రజలకు ముఖ్య మంత్రి సహాయని ద్వారా ఆదుకున్నారన్నారు. రాష్ట్ర మంత్రి హరీష్ రావు కల్వకుర్తిలో సభలో చేసిన విమర్శలు అర్థరహితమని కొట్టిపారేశారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పార్టీలు మారలేదా అని వారు ప్రశ్నించారు. ఈ సమావేశంలో కిషన్ నాయక్,నరేష్ నాయక్, గోపాల్‌నాయక్ , మహేష్ , రామ కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజేత



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో సోమవారం భారతదేశ జాతిపిత మహాత్మా గాంధీ ,భారత మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలను పాఠశాలలో ఘనంగా జరుపుకున్నామని వైస్ ప్రిన్సిపాల్ మంతటి క్రాంతి కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు పోల సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశాన్ని బ్రిటిష్ కబంధ హస్తాల నుండి విముక్తి పొందించడానికి అహింస మార్గాన్ని ఎంచుకొని ఎందర్నో స్వాతంత్ర సమరయోధులను తన నాయకత్వంలో పని చేయించి భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి మూల కారణమైన మహాత్మా గాంధీ గొప్ప మహా నీయులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కుందూరు శ్యాం సుందర్ స్టడీ మెటీరియల్స్, పలుకలు అందించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పోల సత్యనారాయణ,గార్లపాటి పాండురంగం,కోట భాస్కర్,కట్టా ప్రభా కర్ రెడ్డి,ప్రసాద్,శేఖర్, గోపాల్, సాయిరాం, నరేష్, ఇందిరమ్మ, ,స్వప్న, కృష్ణవేణి, మాధవి వాసవి క్లబ్ సభ్యులు,ఆవోపా సభ్యులు, అచ్చంపేట రక్షిత మహిళా సంఘం సభ్యులు పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు.

గవర్నర్ తమిళిసైనీ కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ని హైదరాబాద్ రాజ్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సోమవారం కలిశారు. కమిషన్ సభ్యులు ఆనంద్, భారతి, భూ క్యా జ్యోతి, సెక్రెటరీ మనోహర్ లతో కలసి గవర్నర్ కు పుష్పగుచ్ఛం అంద జేశారు. ఈ సందర్భంగా గవర్నర్ నూతన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డితో పాటు కమిషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అంగన్వాడీ, ఆశా.. మధ్యాహ్న భోజన కార్మికుల ర్యాలీ



తెలకపల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని నిరసన సమ్మె చేస్తున్న అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు. నిరసన సమ్మెలో భాగంగా సోమవారం తెలకపల్లి మండల కేంద్రంలో ఎర్ర చీరలు ధరించి తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండు మీదుగా మండల పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడం దారుణమని అన్నారు మహిళా కార్మికులు గత 22 రోజులుగా నిరసన సమ్మె నిర్వహిస్తున్న పట్టించుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళలు లక్షల మంది రోడ్లమీద కూర్చొని సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదని అన్నారు. గత చరిత్ర తిరిగేస్తే మహిళలకు పెట్టుకున్న ఏ ప్రభుత్వం బతికి బట్ట కట్టలేదని కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే గత ప్రభుత్వాలకు పట్టిన గతి ఈ ప్రభుత్వానికి పడుతుందని అన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయముకు చేరుకొని కార్యాలయం ముందు పెద్ద ఎత్తున బతుకమ్మలు ఆడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉద్యోగుల ప్రాజెక్టు కార్యదర్శి డీ. చంద్రకళ, అక్కురి అలివేలుమంగా ,ఆశా వర్కర్లు పుష్ప భారతి సప్న మధ్యాహ్న భోజన కార్మికులు నాగమణి సరస్వతి పుష్ప పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

- బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్

తిమ్మాజిపేట : 2014 ఎన్నికలలో హామీ లు ఇచ్చి గద్దె నెక్కిన కెసిఆర్ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని బీసీ సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ అన్నారు. సోమవారం మండలకేంద్రం లో అంగన్వాడీ ఉద్యోగుల, ఆశా వర్కర్ల నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉండరని అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని 2014 ఎన్నికలలో హామీ ఇచ్చి గద్దెనెక్కిన కేసీఆర్ అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు 10సంవత్సరాల నుంచి తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, గౌరవ వేతనం పెంచాలని, సమ్మె చేస్తున్న ప్రతి సారి హామీ లిచ్చి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఆశా వర్కర్లను, అంగన్వాడీ టీచర్‌లను, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ప్రతి నెల 26 వేల గౌరవ వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10 లక్షలు ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే అన్ని బెనిఫిట్స్ వీరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదయ్య , సరిత, సువర్ణ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలకు రెండు రోజులే గడువు

కందనూలు : అంబేద్కర్ ఓపెన్ డిగ్రీలో చేరుటకు చివరి అవకాశంగా యూనివర్శిటి అక్టోబర్ 4 వరకు అవకాశం ఇచ్చిందని నాగర్ కర్నూల్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సమన్వయకర్త వర్కాల శ్రీనివాస్ తెలిపారు. ఇంటర్,ఐటీఐ, ఏదైన రెండేళ్ల డిప్లొమా కోర్సు పూర్తిచేసిన వారు డిగ్రీకి దరఖాస్తుచేసుకోవలన్నారు. ముఖ్యంగా చదువు మద్యలోనే ఆపేసిన గృహిణులు, యువతీ యువకులు, ప్రభుత్వ ప్రైవేట్ ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 7382929779 నంబర్ సంప్రందించాలని కోరారు.

గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అస్వస్థత

- మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలింపు

అచ్చంపేట : అమ్రాబాద్ మండలం మన్ననూరు గిరిజన బాలిక ఆశ్రమ పాఠశాలలో సోమవారం విద్యార్థులు మళ్లీ అస్వస్థతకు గురయ్యారు. అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో 15 మంది విద్యార్థినులు చికిత్స పొందుతున్నారు. ముగ్గురు విద్యార్థులకు నాగర్కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. హాస్టల్ కు కల్తీ పదార్థాలు సరఫరా చేయడం వల్లే విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారని ప్రతిపక్ష పార్టీ నాయకులు విద్యార్థి సంఘ నాయకులు గతంలో ఆరోపించారు. మళ్లీ ఈరోజు అదే పాఠశాలలో విద్యార్థులు అస్వస్థకు గురి కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

ఎంపీటీసీ మృతి : ఎమ్మెల్యే పరామర్శ

బల్మూరు : మండలంలోని కొండనాగుల గ్రామానికి ఎంపీటీసీ బుద్దుల పద్మావతి అనారోగ్యంతో మృతిచెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో హాస్పిటల్ లో చికిత్సలతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు భర్త భాస్కర్ తెలిపారు. ఈ విషయం తెలుసుకొని అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ పద్మావతి పార్టీ కోసం నిరంతరం కృషి చేశారని, ఆమె లేని లోటు కుటుంబానికి, పార్టీకి తీరని లోటని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి గండికోట రాజు

వెల్దండ : మండలంలోని తిమ్మి నోని పల్లి గ్రామానికి చెందిన గండి కోట రాజు బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నారు. గండి కోట రాజు గతంలో బీఎస్పీ పార్టీలో పని చేశారు. గ్రామ సర్పంచ్ గా పోటీ చేసి ఓటమి చెందారు. ఓటమి చెందిన తర్వాత నిరంతరం ప్రజల్లో ఉంటు ప్రజల కోసం పని చేస్తున్నారు. ప్రస్తుతం మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో గండి కోట రాజు బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి సిద్ధమయ్యారు.గ్రామ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.

ప్రతి కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలి

- కేవీపీఎస్ మండల కార్యదర్శి బత్తిని రాజు

కొల్లాపూర్ : ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని కేవీపీఎస్ మండల కార్యదర్శి బత్తిని రాజు అన్నారు. కొల్లాపూర్ మండల కేంద్రంలో సంఘం కార్యాలయం ఆవరణంలో కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేవీపీఎస్ జెండాను మండల కార్యదర్శి బత్తిని రాజు ఆవిష్కరించారు. అనంతరం కేవీపీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు పుట్ట పోగు రాజు, బత్తిని రాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లికెవిపిఎస్ నాయ కులు శ్రీకాంత్ రాజు రాముడు మల్లేష్ మహేశుతదితరులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం కేటీదొడ్డి మండలంలోని ఉమిత్యాల తండాకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు హనుమంతు , పాండు, వర్ష , హరిచంద్, రత్నం నాయక్, లక్ష్మణ్, లోక్య , పుణ్యాలిలతో పాటు మరికొంత మంది ఆ పార్టీలకి గుడ్ బై చెప్పి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఉత్యాల తండాకి బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సర్పంచ్ ఆధ్వర్యంలో జల్లు, బాలు, సూర్య , సురు, తిమది, పర్వతమ్మ పద్మమ్మ సరోజమ్మ గోవిందమ్మ గోవిందు వీరన్న తాజు వీర వీర పుష్పరాజు హరి వెంకటేశు చంద్రమ్మ రవి శాంతమ్మ తులసమ్మ నీలమ్మ వీరితో పాటు 70 మందికి పైగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ గిరిజనులను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. గిరిజనుల చిరకాల స్వప్నమైన తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఒక సారి సీఎం కేసీఆర్ ని, తనను ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జెడ్పీటీసీలు రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సర్పంచ్ సక్రు నాయక్ , మండల అధ్యక్షుడు ఉరుకుంద,బీఆర్ఎస్ నాయకులు చక్రధర్ రావు, కృష్ణ నాయక్ , మేఘనాథ్ రవి పుష్పరాజ్ రాము వీరేష్, రాముడు , గోవిందు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా ప్రతి ఒక్కరి బాధ్యత

- జూనియర్ సివిల్ జడ్జీ కమలాపురం కవిత



అలంపూర్ : స్వచ్ఛతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని జూనియర్ సివిల్ జడ్జీ కమలాపురం కవిత అన్నారు. సోమవారం అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టు వద్ద గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ శాంతి, అహింసతో దేనినైనా జయించవచ్చునని మహాత్ముడు నిరూపించాడని అన్నారు. సమాజంలో తోటివారిపట్ల శాంతి సహనంతో వ్యవహరిస్తే వ్యక్తుల మధ్య తగదాలే రావని అన్నారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి, కోర్టు ఆవరణలో మొక్కలు నాటు వేశారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ నరసింహా, న్యాయవాదులు శ్రీధర్ రెడ్డి, నారాయణ రెడ్డి, ఆంజనేయులు, వెంకటేష్ గజేంద్ర గౌడ్, అఫ్రోజ్, కోర్టు సిబ్బంది సాయితేజ, భారతి, శర్మ పురేందర్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ శాంతిమార్గంలో నడవాలి : కలెక్టర్

- ఘనంగా గాంధీ జయంతి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రతి ఒక్కరూ శాంతిమార్గంలో నడవాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని గద్వాల పట్టణంలోని గాంధీ చౌక్‌లోగల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాంతి మార్గంలో ఏ సమస్య అయినా పరిష్కరించుకోవచ్చని అన్నారు.మహాత్మా గాంధీ చెప్పిన విధంగా పట్టణంలో పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. పట్టణా లలో, గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని, మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి , లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. గాంధీజీ సేవలను కొని యాడారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు గాంధీ జయంతి శుభాకా ంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్,డీపీ ఆర్ ఓ చెన్నమ్మ, డీ ఆర్ డీఏ ఉమా దేవి, ఏ ఓ బద్రప్ప, ఈడీ ఎస్సీ కార్పోరేషన్ రమేష్ బాబు, ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ మన్సూర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయాలను కొనసాగించాలి : ఎమ్మెల్యే

గద్వాల జిల్లా కేంద్రంలోని జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంగా సోమవారం చింతలపేట సమీపంలోని గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచం శాంతికి మార్గదర్శి గాంధీ అని అన్నారు. తన చివరి శ్వాస వరకు శాంతి, అహింసా మార్గాలను ప్రచారం చేశారన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యమవు తుందన్నారు. నేటి యువత గాంధీ ఆశయాలను కొనసాగి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్ , రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప , జెడ్పీటీసీ రాజశేఖర్, వైస్ చైర్మన్ బాబర్, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, కౌన్సిలర్స్ కృష్ణ, నరహరి శ్రీనివాసులు, మహేష్, నాగరాజు, శ్రీను,నరహరి గౌడ్ , కేటీ దొడ్డి మండల అధ్యక్షుడు ఉరుకుంద, గద్వాల టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు, శ్రీనివాస్ రెడ్డి, నాగులు యాదవ్, రంజిత్, రామకృష్ణ శెట్టి, రిజ్వాన్, భగీరథ వంశీ కురుమన్న , మోబిన్, చిన్న, వీరేష్ , కార్యకర్తలు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీ సదుగౌడ పాటిల్, డా.కావేరి నేతృత్వంలో

జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతి సందర్భంగా గద్వాల్ టౌన్ లో సత్యమేవ జయతే సత్యమేవ జయతే పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్ర గద్వాల (టౌన్) కేంద్రంలో గల అంబేద్కర్ చౌక్ నుంచి గాంధీచౌక్ వరకు నిర్వహించారు. పాదయాత్ర అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రం లోని గాంధీచౌక్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు.


జోగులాంబ గద్వాలలో ...

గట్టు : గట్టుమండలకేంద్రంతో పాటు మండలంలోని మాచర్ల,బల్గేరా గ్రామాలలోని మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామం పరిశుభ్రంగా ఉంచుకొని అదే విధంగా ప్లాస్టిక్ వాడరాదని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాసు శ్యామల, ఉప సర్పంచ్ ఉరుకుంద శ్రీనివాస్ రెడ్డి, కిష్టప్ప, మాజీ సర్పంచ్ సామేలు, నూరు బాషా, నల్లరెడ్డి, డేవిడ్, రాజాగోపాలు, రాజు , భీమన్న , అంగన్వాడీ టీచర్లు , వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

ఉండవల్లి : జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని అధికారులు, ప్రజాప్రతినిధులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మనవపాడులో స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో పాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు.

అలంపూర్ : మహాత్మ గాంధీ జయంతి అలంపూర్ మండలం కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనోరమ వెంకటేష్ ఆధ్వర్యంలో, సమ సమాజ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జీ.రాజు, నాగరాజు, వెంకటరామయ్య శెట్టి, మాజీ సర్పంచ్ జయరాములు, రమేష్, ఆశన్న వెంకటస్వామి, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.


గద్వాల్ లో..


అలంపూర్‌లో..


ఉండవల్లిలో...


గట్టులో..

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి



అలంపూర్ : మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ.నరసింహ పిలుపునిచ్చారు. సోమవారం అలంపూర్ మండల కేంద్రంలో మున్సిపల్ కార్మికులు వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీ. నరసింహ మాట్లాడారు. మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిష్కారం కోసం సోమవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు వెంకటేశ్వర్లు, మునిస్వామి, ఏసేపు, అంజి, రాము, లక్ష్మీదేవి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులను.. ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం : బీఎస్పీ



అలంపూర్ : 2009లో వరదల కారణంగా సర్వం కోల్పోయిన అలంపూర్ పట్టణ ప్రజలను ఆదుకోవడంలో పాలకులు విఫలమయ్యారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జీ బోరవెల్లి మహేష్ విమర్శించారు. సోమవారం వరద బాధితులకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించిన 43 ఎకరాల భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జీ మాట్లాడుతూ వరదలు వచ్చి నేటికీ 14 సంవత్సరాలు పూర్తయ్యాయని వరద బాధితులకు కేటాయించిన భూమిలో ఇండ్ల స్థలాలు పంపిణీ చేయకుండా కేవలం కాగితాలకు మాత్రమే పరిమితమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. వరద బాధితులకు ఇల్లు రావాలన్నా, అలంపూర్ పట్టణము అభివృద్ధి కావాలన్నా బీఎస్పీ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జీ కనకం బాబు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు యామని సుంకన్న , అలంపూర్ మండల అధ్యక్షులు సురేష్ , నాయకులు ప్రకాశం, నరసింహ, చంద్రన్న పాల్గొన్నారు.

కేవీపీఎస్ జెండావిష్కరణ



జోగులాంబగద్వాల : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ 1998 అక్టోబర్ 2వ తేదీన ఆవిర్భవించిందని నాటి నుంచి ఇప్పటివరకు రాష్ట్ర ంలో అనేక ఉద్యమాలు నడిపి విజయాలు సాధిం చిందని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు మారెన్న అన్నారు. కేవీపీఎస్ 25వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు గట్టుమారెన్న కేవీపీఎస్ జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న వివక్షత, అణిచివేత రూపాలపై తిరుగుబాటు పోరాటాలు చేసిందని తెలిపారు. పోరాటాల ఫలితంగానే జస్టిస్ పున్నయ్య కమిషన్ ఏర్పాటు చేశారని అన్నారు. గత అనుభ వాలను ఆదర్శంగా తీసుకొని దళితులంతా నేడు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా దళితులకు ఖర్చు పెట్టాలని, రాజకీయాలకు అతీతంగా దళిత బంధు పథకాన్ని అర్హులైన దళితు లందరికీ ఇవ్వాలని, దళితులకు మూడు ఎకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు లాంటి ప్రభుత్వ హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షులు ఏ. వెంకటస్వామి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సవారన్న, జిల్లా సహాయ కార్యదర్శి కర్రెప్ప, గట్టు మండల నాయకులు బద్రి , బజారన్న, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గట్టన్న, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

సమానత్వం సాధనకు పోరాటం

- జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు

అలంపూర్ : సమానత్వం కోసం పోరాటం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. సోమవారం కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు వెంకటస్వామి జెండాను ఆవిష్కరించారు. కేవీపీఎస్ ఏర్పడి 25 ఏళ్ల కాలంలో ఎన్నో సామాజిక పోరాటాలు చేసి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు చైర్మన్ సభ్యులను నియమించాలని, కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రోత్సాహం అందించాలని, దళిత వాడలకు స్మశాన స్థలాలు ఇవ్వాలని పోరాటం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నాగరాజు, అయ్యప్ప, గంగన్న, వెంకట్రామయ్య శెట్టి, యుటిఎఫ్ నాయకులు రమేష్, మద్దిలేటి, మాజీ సర్పంచ్ జయరాముడు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్పించే బాధ్యత మాదే

- ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి, అబ్రహం



జోగులాంబ గద్వాల : వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్పించే బాధ్యత తమదేనని ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి, అబ్రహం అన్నారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలో నల్లకుంట కాలనీ లోని వాల్మీకి భవన్ దగ్గర నూతనంగా నిర్మించిన నూతన వాల్మీకి కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే లు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, డాక్టర్ వీ.ఎం అబ్రహం, రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప హాజరై మాట్లాడారు. ఇటీవలే అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్రంలోని జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మెల్యేలు వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించాలని సీఎం కేసీఆర్ కి పట్టు పట్టి అసెంబ్లీలో తీర్మానం చేయించినట్లు పేర్కొన్నారు. వారికి వాల్మీకుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లు మాట్లాడుతూ గతంలో పరిపాలించిన వివిధ పార్టీలు కేంద్రం, రాష్ట్రంలో ఏనాడు వాల్మీకుల గురించి ఆలోచన చేయలేదు కేవలం వారిని ఒక ఓట్లు వేసే యంత్రాలుగా మాత్రమే ఉపయోగించుకున్నారన్నారు. సీఎం కేసీఆర్ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని చెప్పడం జరిగిందని, అన్నమాట ప్రకారం సీఎం కేసీఆర్ చెల్లప్ప కమిటీ ద్వారా ఆమోదం చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి వాల్మీకి ఎస్టీ జాబితా బిల్లును పంపించడం జరిగిందన్నారు. ఒక చిన్న చిక్కుముడి వల్ల వాల్మీకి బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదం చేయలేని విషయం ఇటీవల తెలిసిందని, ఈ విషయాన్ని వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి సీఎం తో ప్రత్యేకంగా మాట్లాడి త్వరలో ఆ చిక్కుముడిని తొలగించి న్యాయబద్ధంగా న్యాయవాదులతో చర్చించి త్వరలో వాల్మీక లను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా పూర్తిగా సహాయశక్తులను ప్రభుత్వం తరపున కృషి చేశామని తెలిపారు. వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు 2017 సంవత్సరం రూ.50 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. మరి ఇప్పుడు కోటి రూపాయలు వాల్మీకి కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి తెలిపారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, సీఎం కేసీఆర్‌తో గద్వాల ఎమ్మెల్యే నేను అన్ని విధాలుగా కృషిచేసి అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. గద్వాలలో వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఈ విధంగా చేసుకోవడం జరిగిందో అదేవిధంగా అల్లంపూర్ ఐజా లో కూడా త్వరలో వాల్మీకి కమిటీ హాల్ నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. పేద ప్రజలకు వివాహ శుభకార్యాలను జరుపుకోవడానికి అన్ని వసతులతో ఏర్పాటు చేసి వాల్మీకులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీ.ఎస్ కేశవ్, జెడ్పీ వైస్ చైర్మన్ సరోజమ్మ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జెడ్పీటీసీ బాసు శ్యామల, వైస్ ఎంపీపీలు సుమతి రామకృష్ణ నాయుడు,వీరన్న, కౌన్సిలర్ మురళి, గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, మల్దకల్ మండలం పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కృష్ణయ్య సార్, గట్టు మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు హనుమంతు నాయుడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సుధాకర్, రమేష్ నాయుడు, సత్య రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, కోటేష్, నరసింహారెడ్డి, రామాంజనేయులు గద్వాల తిమ్మప్ప, ఆంజనేయులు, శేషాద్రి నాయుడు,ధర్మ నాయుడు,వేణు, గంట రమేష్ , వాల్మీకి నాయకులు, వైన్డింగ్ రాములు, మధుసూదన్ బాబు వాల్మీకి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రసీదులను తప్పనిసరిగా పొందాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ గంటా కవిత

గట్టు : రైతులు కొనుగోలు చేసేసమయంలో విత్తనాలు ఎరువులకు సంబంధించి తప్పనిసరిగా రసీదులను పొందాలని గద్వాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ గంటా కవిత పేర్కొన్నారు. సోమవారం గట్టు రైతు వేదికలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జీ గంటా కవిత ప్రారంభించి మాట్లాడుతూ భూములను కొనుగోలు చేసే క్రమంలో వాటికి సంబంధించిన పత్రాలను సరిచూసుకోవాలన్నారు. ఆస్తి లో కొడుకుతోపాటు కూతురికి సమానత్వం ఉంటుందన్నారు. బాల్య వివా హాలు ఎట్టి పరిస్థితిలో చేయవద్దని, 18 ఏళ్లు నిండిన తర్వాతే అమ్మా యిలకు వివాహం చేయాలన్నారు. వ్యసనాలకు బానిసలు కావద్దని, ఆరో గ్యం పట్ల జాగ్రత్త వహించాలని రైతులకు సూచించారు.వడ్డీ వ్యాపారస్తులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. తల్లిదండ్రులను చూసుకునే బాధ్యత కొడుకుల పై ఉందని, ఆస్తి పంచుకున్న తర్వాత తల్లిదండ్రుల పట్టించుకోకపోతే ఆర్డీవోకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఆస్తులకు సంబంధించి అమ్మడం కొనడం వంటి వాటిని తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకుంటేనే చెల్లుబాటు అవుతాయని, తెల్ల కాగితాలపై రాసుకున్నవి చెల్లు వాటు కావన్నారు. రైతులు సేంద్రియ ఎరువులతోని పంటలను పండిం చాలని, రసాయనిక ఎరువులకు దూరంగా ఉండాలన్నారు. గాంధీ జయ ంతి సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ సర్కిల్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజేందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ యుగంధర్, సర్పంచ్ ధనలక్ష్మి , వ్యవసాయ అధికారులు శ్రీలత, రాజశేఖర్, న్యాయవాదులు వరలక్ష్మి , మోనయ్య , యశ్వంత్ , వివిధ గ్రామాల ఏ ఈ ఓలు, రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రైతు రాజ్యం : జెడ్పీ చైర్‌పర్సన్



గట్టు : తిరగబడదాం తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని మిట్టదొడ్డి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల తాలూకా ఎమ్మెల్యే అభ్యర్థి జెడ్పీ చైర్ పర్సన్ సరిత కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని,వచ్చిన వెంటనే ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు 15000/- వ్యవసాయ కూలీలకు 12000/- రైతు భరోసా క్రింద అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, అమరావాయి కృష్ణారెడ్డి, గట్టు ధనలక్ష్మి కృష్ణమూర్తి, సత్యనారాయణ, మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్,శ్రీనివాస్ గౌడ్,గట్టు గౌస్, మాబాష ,మాచర్ల లక్ష్మణ్, ఇషాక్,ఇమ్మానేయిల్, ఉప్పరి గోవింద్, రాజు, అంబేద్కర్, తిరుమలేష్,యాదగిరి, వీరేష్,దాబా వీరన్న,తిరుమల్ గౌడ్,వసంత్, రమేష్,గురుపద, బల్గేర బజారన్న,వీరేష్ ఆచారి, రవి, ఏలియా, ఏసన్న, వీరన్న, ఉరుకుంద, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, ఎల్కూర్ తిమ్మప్ప, శేఖరయ్య వీరేశ్, అరగిద్ద రాజేష్, ఈశ్వర్ , ఎకె వెంకటమ్మ, రాములు, గోవింద్,నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

గట్టు కృష్ణమూర్తి అధ్వర్యంలో అరగిద్ద గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జెడ్పీ చైర్ పర్సన్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ అభ్యర్థి, జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గట్టు గౌస్, పాతపాలెం ఆనంద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బెందల తిమ్మప్ప, సవారన్న, తదితరులు పాల్గొన్నారు.

ధరూర్ : కేటి దొడ్డి మండలం మల్లపురం తండావాసులు పార్టీలో చేరారు. చేరిన వారిలో.. రాములునాయక్, శీను నాయక్ ,గాగు నాయక్ , గాంగు నాయక్ , చందు నాయక్ ,శంకర్, పున్య నాయక్ ,పెర్య నాయక్ , గణేష్ నాయక్‌లతో పాటు 25 మంది తండావాసులు చేరారు.

ఆశా వర్కర్లలకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలి : ఆశావర్కర్లు


గద్వాల్ లో..


ఉండవల్లిలో...


అలంపూర్‌లో..

జోగులాంబ గద్వాల : తమ ఫిక్స్ వేతనం రూ.18వేలు చెల్లించాలని ఆశావర్కర్లు డిమాండ్ చేశారు. సోమవారం గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి ఆశావర్కర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే రాష్టాన్ని ఆరోగ్య తెలంగాణ గా పేరు తీసుకరవడానికి సేవలు చేస్తున్న ఆశావర్కర్ల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు, మహిళలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పుకునే ఈ అసమర్థ ప్రభుత్వం మహిళల సమస్యలు పరిష్కరించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. నిరవధిక సమ్మెకు నోటీసులు ఇచ్చి సమ్మె చేస్తున్న మహిళల పట్ల ప్రభుత్వం ఇకనైనా మొండి వైఖరి వీడి వారిని చర్చలకు ఆహ్వానించి వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. డిమాండ్ లు నెరవేరే వరకు సమ్మె ను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నర్సింహా , ఆశావర్కర్ల అధ్యక్ష కార్యదర్శులుపద్మ , సునీత ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఉండవల్లి : తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆశా వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహానికి తమ సమస్యలు వినిపించారు. సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే ఉద్యోగ భద్రత ఇన్సూరెన్స్ సౌకర్యం తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు అమ్ములమ్మ , పద్మావతమ్మ నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ మద్దతు..

అలంపూర్ : మండల కేంద్రంలో సమ్మె నిర్వహిస్తున్న ఆశ వర్కర్లకు సోమవారం టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. సమ్మె నిర్వహిస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. తక్షణం ప్రభుత్వం ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్.ఆంజనేయులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ ముజీబ్, చంద్రశేఖర్ నాయుడు, భాస్కర్ తదితరులు ఉన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

అలంపూర్ మండల కేంద్రంలోని గాంధీ జయంతి సందర్భంగా ఆశా వర్కర్లు గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బీ. నరసింహ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని,పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు ఇవ్వాలని, ఫిక్స్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు నాగేశ్వరమ్మ, అంజలి, మేరీ, మంజుల, కృష్ణ వేణి, బి.పద్మావతి, విజయమ్మ, పద్మ, చిట్టెమ్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

గట్టు : సీజనల్ వ్యాధులపై జిల్లా మలేరియా బృందం సభ్యులు అవగాహన కల్పించారు. మండలంలోని మల్లాపురం తండాలో నిర్వహిస్తున్న వైద్య శిబిరం సోమవారం రెండవ రోజు కొనసాగింది. తండాలోని ప్రతీ ఇంటిని సందర్శించి జ్వరం ఉన్న వారికీ రక్త నమూ నాలను తీసి జిల్లా ల్యాబ్ కు పంపించారు. అవసరమైనవారికీ మందులు అందజేశారు. జ్వరము ఉన్న వారి ఇండ్లలో పైరేత్రిన్ స్ప్రే చేయించారు. గ్రామంలో నీటిలో లార్వా ఉన్న చోట లార్వా తొలగించారు. గ్రామంలో పర్యటించిన జిల్లా మలేరియా బృందం మాట్లాడుతూ సీజనాల్ వ్యాధులైన డెంగీ, మలేరియా,టైఫాయిడ్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు.



ఈ కార్యక్రమంలో సర్పంచు ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, జిల్లా మలేరియా టీం, సిహెచ్ హుస్సేన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.